ఇందుపల్లిలో పవర్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం మండలం ఇందుపల్లి స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల నందు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థాయి అండర్-17 బాలబాలికల పవర్ లిఫ్టింగ్ పోటీలను డిఇఒ షేక్ సలీమ్ బాషా బుధవారం ప్రారంభించారు. జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లంక రాణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బంది, పిఇటి బుజ్జి, స్టాఫ్ సెక్రటరీ జి.పెద్దిరాజు, గ్రామస్తుల సహకారంతో పవర్ లిఫ్టింగ్ పోటీలను పారదర్శకంగా నిర్వహించారు. ఈ పోటీల్లో అన్ని విభాగాలలో విజేతలుగా ఎంపిక అయినవారిని పలువురు అభినందించారు. అనంతరం విజేతలకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఫ్ జిల్లా అధ్యక్షులు, ఎస్‌జిఎఫ్ జిల్లా సెక్రటరీ, పిఇటి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, అమలాపురం పిఇటి అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు ఆశలపై నీళ్లు

- భూ యజమానికే అన్నదాత వర్తింపు
- జిల్లాలో 80 శాతం కౌలు రైతులే..!
- ప్రభుత్వ వైఖరితో కంటతడి పెడుతున్న కౌలుదారులు



ప్రజాశక్తి - రాజోలు

అన్నదాత సుఖీభవ పథకం లబ్ధిదారుల గుర్తింపునకు ప్రభుత్వం విస్తృత కసరత్తు చేసింది. దీన్ని ఆగష్టు రెండున అమలులోకి తీసుకుని వచ్చింది. మలి విడత నవంబర్ 19న విడుదల చేసింది. గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన దాని కన్నా ప్రస్తుత కూటమి సర్కారు ఈ పథకం కింద ఇచ్చే మొత్తాన్ని భారీగా పెంచింది. గత ప్రభుత్వం కేంద్రంతో కలిసి రూ.13,500 ఇస్తే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రూ.20వేలు చేసింది. ఈ మొత్తం అనర్హులకు అందకుండా, అర్హులకు అన్యాయం జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకొంటాం అంటూ కౌలు రైతులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది.

కౌలు రైతులకు దక్కని అన్నదాత సుఖీభవ

కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి అమలు చేస్తున్న పిఎం కిసాన్ పథకానికి రాష్ట్రప్రభుత్వం తన నిధులను కలిపి అన్నదాత సుఖీభవను అమలు చేస్తోంది. పిఎం కిసాన్ పథకం కింద కేంద్రం ఏటా రూ.6వేల నగదును మూడు విడతలుగా రైతుల ఖాతాలకు జమ చేస్తోంది. దానికి మరో రూ.7,500 కలిపి గత వైసిపి ప్రభుత్వం ఏటా రూ.13,500 రైతులకు ఇచ్చింది. అయితే ఈ మొత్తాన్ని రూ.20 వేలకు పెంచుతామని ఎన్నికల ప్రచార సమయంలో టిడిపి ప్రకటించింది. ఇందుకు సంబంధించి తొలిదశ ప్రక్రియ పూర్తయింది. అందులో వెబ్‌ల్యాండ్ ఆధారంగా ఉన్న రైతు ఖాతాలను నేరుగా రాష్ట్రప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా జాబితాలను ప్రాథమిక పరిశీలన కోసం జిల్లాలకు అన్నదాత-సుఖీభవ కింద 1,34,439 రైతులకు రూ.67.22 కోట్లు, పిఎం కిసాన్ కింద 1,16,852 రైతులకు రూ.23.37 కోట్లు జిల్లా వ్యాప్తంగా రూ.90.59 కోట్లు జమ కానున్నాయి. ఇంకా జిల్లాలో 3.54 లక్షల ఎకరాల్లో వరి, కొబ్బరి, ఆక్వా సాగు భూములు ఉన్నాయి. రెవెన్యూ దస్త్రాలు, ఖాతాల సంఖ్య ఆధారంగా 2.14 లక్షల మంది రైతులు ఉన్నట్లు తేల్చారు. ఈ ఏడాది మొదట్లో 1.53 లక్షల మంది భూ యజమానులు మాత్రమే విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం నమోదయ్యారు. వరి సాగు చేసిన రైతులకు.. విశిష్ట సంఖ్యకు నమోదైన వారికి మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉంది. జిల్లాలో సాగు చేసే వారు ఎక్కువ శాతం కౌలు రైతులే కావడమే దీనికి కారణమని తేల్చారు.

వేలిముద్ర,, ఐరిష్ ద్వారానే ఇకెవైసి!

నెలకు రూ.10వేల కన్నా అధికంగా పెన్షన్లు పొందే వారు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆదాయపన్ను చెల్లించేవారికి పథకం వర్తించదు. ఆధార్ సీడింగ్ ఆధారంగా ఇలాంటి వారిని గుర్తించే ప్రక్రియను ప్రభుత్వస్థాయిలోనే చేస్తున్నట్లు సమాచారం. అది పూర్తయిన తర్వాత ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం అర్హుల జాబితాలను తిరిగి జిల్లాలకు పంపిస్తారు. మళ్లీ ఆ జాబితాలలో పేర్లు ఉన్న వారందరికీ ఇకెవైసీ చేయాలి. అది కూడా గతంలో ఇ-క్రాప్ నమోదు, ఇతంత్రా వాటికి చేసిన తరహా సెల్‌ఫోన్ నంబర్ ఒటిపితో ఇకెవైసి చేసే అవకాశం లేదు. లబ్ధిదారులుగా గుర్తించిన రైతుల వేలిముద్ర లేదా ఐరిస్ ద్వారా ఇకెవైసి చేయించుకోవాలి. దాని ద్వారా స్థానికంగా వ్యవసాయం చేయకుండా ఇతర ప్రాంతాల్లో ఉండి ప్రభుత్వ లబ్ధి పొందే వారిని కట్టడి చేయనున్నారు.

వారికే సాయం అవసరం

జిల్లాలోని సాగు చేస్తున్నవారిలో 80 శాతానికిపైగా కౌలు రైతులే ఉన్నారు. లక్షలాదిగా ఉన్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు రావడం గగనమవుతుండగా, కార్డులిచ్చిన వారికి అనేక కొర్రీలు వేసి బ్యాంకులు రుణాలివ్వట్లేదు. ఇప్పుడున్న చట్టం స్థానంలో కొత్త కౌలు చట్టం తెచ్చి కార్డుల జారీని సులభతరం చేస్తామన్న కూటమి సర్కార్ ఆ కసరత్తును అర్థాంతరంగా నిలిపివేసింది. మొంథా తుపాను, అకాల, భారీ వర్షాలు, కరువు వలన పంట నష్టపోయింది కౌలు రైతులే. వారికే తిరిగి సాగును సాగించడానికి పెట్టుబడులు అవసరం అవుతాయి. కేంద్రంలోని మోడీ సర్కార్ అసలు కౌలు రైతులను సాగుదార్లుగా పరిగణించట్లేదు. సాయం చేస్తామన్న కూటమి ప్రభుత్వం తొలేడాది ఇవ్వలేదు. రెండవ ఏట కౌలు దారులకు ఇవ్వకుండా సొంత భూమి కలిగిన రైతులకు రెండు కిస్తులిస్తూ కౌలు రైతులకు కొద్దిపాటి సాయాన్ని సైతం వాయిదా వేసింది.

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలి

భూయజమానుల సంతకంతో సంబం ధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇచ్చి కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ అందజేయాలి. జిల్లాలో వ్యవసాయ సాగు 80 శాతం కౌలు రైతులే చేస్తున్నా రు. గత ప్రభుత్వం తెచ్చిన కౌలుచట్టం ప్రకారం ఒప్పంద పత్రంపై భూయజమానులు సంతకం పెట్టేందుకు అం గీకరించడం లేదన్నారు. దీంతో గుర్తింపు కార్డులు రాక కౌలు రైతులకు ప్రభుత్వ రాయితీలు అందక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే జగన్ తెచ్చిన చట్టాన్ని రద్దుచేసి కొత్త కౌలు చట్టాన్ని తెస్తామని కూటమి హామీ ఇచ్చింది. ఆహామీని నెరవేర్చాలి.

- పీతల రామచంద్ర రావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి

సిఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న సిఆర్‌పిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వెల్ఫేర్ అసోసియేషన్ సమాఖ్య డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని డిఇఒ కార్యాలయం వద్ద సమగ్ర శిక్షలో పని చేస్తున్న సిఆర్‌పిలు బుధవారం ఉద్యోగ భద్రత కల్పించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2011 నుంచి సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్నా సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా సుప్రీమ్ కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. జిల్లాలో మిగిలి ఉన్న 29 మంది సిఆర్‌పిలను రెవె న్యూ విలేజ్ లలో నియమించాలని డిమాండ్ చేస్తూ డిఇఒ డాక్టర్ ఎస్‌కె. సలీమ్ బాషా, సమగ్ర శిక్ష ఎపిఒ జి.మమ్మీ లకు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు జి.జ్యోతి, పి.హేమ సుజన, ఎస్.వెంకటేష్, పి.నాగరాజు, పలువురు పాల్గొన్నారు.



డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

ఏరుపల్లి పంట కాలువ రోడ్డులో ఆక్రమణలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని ఏరుపల్లి గ్రామానికి వెళ్లే దారిలో కాలువ గట్టును పలువురు ఆక్రమిస్తూ అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. కాలువ గట్లను పూడ్చి వేసి, ఎవరు ఇష్టం వచ్చినట్లు వాళ్లు షెడ్లు నిర్మించుకుంటున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికే పంట కాలువలు పూడికలతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. కాలువల నీరు సరిగ్గా ప్రవహించే అవకాశం లేక పంటపొలాలు, రామచంద్రపురం శివారు వార్డులు వర్షాకాలంలో ముంపునకు గురవుతున్నాయి. ప్రజలు ఎన్ని రకాలుగా ఇబ్బంది పడుతున్న ఈ ఆక్రమణలను అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. వీటి ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ కాలువకు అటువైపుగా వెల్ల గ్రామానికి వెళ్లే దారిలో కూడా రోడ్డుకి అటు, ఇటు ఎన్నో ఆక్రములు ఉన్నాయి. వీటిపై ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన అధికారుల నుంచి ఏ విధమైన స్పందన లేదని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించి ఏరుపల్లి రోడ్లో కాలువ గట్లపై అక్రమ నిర్మాణం తొలగించాలని అధికారులు, రాజకీయ నాయకులు స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలను వెంటనే తొలగించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఏరుపల్లికి గ్రామానికి వెళ్లేదారిలో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్లు

ఆరోగ్యశ్రీ కార్డులు అందజేయాలి

ప్రజాశక్తి - కొత్తపేట

పేద, మధ్యతరగతి కుటుంబాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని, ఇప్పటివరకు ఆరోగ్యశ్రీలో నమోదు కాని అర్హులైన ప్రతి కుటుంబానికి నూతన ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయాలని కొత్తపేట నియోజక వర్గ టిడిపి యువ నాయకులు బొక్కా ప్రసాద్ పేర్కొన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడు తూ ఆరోగ్యశ్రీ పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఒక సంజీవనిలాంటిదని అన్నారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలు, రోడ్డు ప్రమాదాలు , ఇతర ప్రమాదకర వ్యాధుల సమయంలో ఆరోగ్యశ్రీ ద్వారా వేలాది కుటుంబాలు ఉపశ మనం పొందుతున్నారని తెలిపారు. ఇటీవల కూటమి ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులను స్మార్ట్‌కార్డుల రూపంలో అందించిన సంగతి తెలిసిందేనని అన్నారు. అయితే కొంత మంది కొత్త రేషన్ కార్డులు పొంది, కొంతమంది రేషన్‌కార్డుల్లో పేర్లు నమోదు అయిన వారు గతంలో కార్డులు కోల్పోయి తాజాగా తిరిగి పొందిన పలువురు కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం వర్తించకపోవడం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొంతమంది తమ సొంత నిధులతో చికిత్స చేయించుకున్న తరువాత సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం పొందే పరిస్థితి ఏర్పడిందన్నారు.

మొక్కలు నాటేందుకు నిధుల మంజూరు

ప్రజాశక్తి - రామచంద్రపురం

పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు రూ.4 లక్షలు మొక్కలు నాటేందుకు మంజూర య్యేయని , ఆ నిధులతో మొక్కలు నాటే కార్యక్రమం బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ రాజు, కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. స్థానిక రత్నంపేట స్కూల్ , లెప్రసి కాలనీ సమీపంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, మున్సిపల్ డిఇ శ్రీకాంత్, ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎస్కే పిపి ట్రస్ట్ ఛైర్మన్ సలాది నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జివి.రావు, చందమామ వాసు తదితరులు పాల్గొన్నారు.

అభినందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థినికి పలువురి అభినందన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

జాతీయ షూటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రం సాధించిన విద్యార్థిని గెద్దాడ మేఘనను స్కూల్ యాజమాన్య కమిటీ బుధవారం అభినందించింది. కొత్తలంక జడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థిని మేఘన ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని జరిగిన 44వ జాతీయ షూటింగ్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రం సాధించింది. మేఘనను పాఠశాల హెచ్‌ఎం గోవర్ధనగిరి రావు, ఎస్ఎంసి ఛైర్మన్ జైను బాబ్జి సమక్షంలో అభినందించారు. శిక్షణనిచ్చిన పీడీ కె.సుజాత కషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మెర్లపాలెం గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇటీవల గ్రామానికి చెందిన ములగలేటి వెంకన్న కొమ్మర సుబ్బలక్ష్మి ఇల్లు కాలిపోయింది. ఈ ప్రమాదంలో వారు నిరా శ్రయులయ్యారు. బుధవారం రావులపాలెం అక్షయ సేవా సంస్థకు చెందిన నిర్వాహకులు అగ్ని ప్రమాద బాధితులకు రూ.5,500, 110 కేజీల బియ్యం, దుస్తులు, వంట, కిరాణా సామగ్రి, అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అన్నదాత సుఖీభవ నిధుల విడుదల

చెక్కు అందజేస్తున్న ఎంపి భరత్, కలెక్టర్ మహేష్‌కుమార్

ప్రజాశక్తి - యంత్రాంగం

అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ రెండో విడత నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో బుధవారం జమ య్యాయి. జిల్లాలో ఈ కార్యక్రమానికి సంబంధించి నియోజకవర్గాల్లో .జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతి నిధులు,అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం:** బుధవారం సిఎం నారా చంద్రబాబు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గ పెండ్లిమర్రి నుంచి రైతుల బ్యాంకు ఖాతాలలో అన్న దాత సుఖీభవ రెండో విడత నిధులు, 21వ పిఎం కిసాన్ నిధులను ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జమ చేశారు. ఈ యొక్క కార్య క్రమాన్ని స్థానిక పల్ల వెంకట్రావు కోకోనట్ సొసైటీ నుండి వర్చు వల్ విధానంలో విశాఖ ఎంపీ శ్రీ భరత్, అమలాపురం ఎంఎల్‌ఎ అయితా బత్తుల ఆనందరావు, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, అమ్ముడా చైర్మన్ మల్లాడ స్వామి నాయుడు, జిల్లా అధికారులు, రైతాంగం తిలకించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1,34,439 రైతులకు అన్నదాత సుఖీ భవ రెండో విడత కింద రూ.5వేల చొప్పున రూ.67.22 కోట్లు, పిఎం కిసాన్ జిల్లా వ్యాప్తంగా 21 వ విడత కింద రూ. 2 వేల చొప్పున 1,16,852 మంది రైతులకు రూ 23.37 కోట్లు, వెరసి రూ.90.59 కోట్లు జమ చేశారన్నారు. కార్యక్రమంలో అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, నాయకులు మెట్ల రమణబాబు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వి.బోసుబాబు జిల్లా పశుసంవర్ధక అధికారి కె. వెంకట్రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి పివి.శ్రీనివా సరావు, సిబ్బంది, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **కొత్తపేట:** పిఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామయెప్పోష్ణతో కలిసి ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో 23,018 మంది రైతులకు మొత్తం రూ.15.26 కోట్లు జమ అయినట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతం కావడంతో, సేంద్రియ సాగు విస్తరణ అత్యవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పి.గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారా యణ అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల బదిలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంఎల్‌ఎ మాట్లాడు తూ రెండో విడతలో పి.గన్నవరం నియోజకవర్గానికి చెందిన 23,737 మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.16.22 కోట్లు జమ చేశారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది అధికసంఖ్యలో రైతులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రెండోవ విడత నిధుల విడుదల కార్యక్రమం నియోజకవర్గం స్థాయిలో కరవాకలో ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెక్కులను రైతు ఖాతాలో జమ చేశారు. అనంతరం ఎంఎల్ ఎ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ 2 వ విడత నిధులు నియోజకవర్గ పరిధిలో 23,293 మంది రైతులకు రూ.15.56 కోట్ల రూపాయలు జమ కానున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుసుమ వనజ కుమారి, తాటిపాక ఎఎంసి ఛైర్మన్ కేతా వెంకటలక్ష్మి , టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, గోదావరి డెల్టా ప్రాజెక్టు ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, మండల టిడిపి అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, సర్పంచ్ రేకాడి సత్యనారాయణ, ఎంపిటిసి మల్లాడి వడ్డికా సులు, బోనం బాబు, సహాయ వ్యవసాయ సంచా లకులు ఎస్.రాకేష్, తహశీల్దార్ సునీల్ కుమార్, ఎంపిడిఒ భవాని, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం రెండవ విడత నిధులు విడుదల కార్యక్రమం రామచంద్రపురం నియోజవర్గం కె.గంగవరంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, వ్యవసాయ శాఖ ఎడి నాగకుమార్ అన్నదాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజవర్గానికి రెండో విడతగా 24,092 మంది రైతులకు రూ. 16.51 కోట్లు చెక్కును విడుదల చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడి నాగకుమార్, తహశీల్దార్ శ్రీరామ్, ఎఇలు సద్గురు మూర్తి, మణిదీప్, అశోక్, అగ్రికల్చర్ అధికారి ఎం.అరుణ, ఎఇఒ లు సిహెచ్.నాగరాజు, అజయ్, హేమంత్, స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు బలుసు శివప్రసాద్, డిసిలు నిడదవోలు సుబ్రహ్మణ్యం, కృష్ణ తేజ, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న కొత్తపేట ఎంఎల్‌ఎ సత్యానందరావు

అయినవిల్లిలో పాల్గొన్న ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ

కరవాకలో చెక్కులు అందజేస్తున్న ఎంఎల్‌ఎ దేవవరప్రసాద్

కె.గంగవరంలో రైతులకు రూ.16.51 కోట్ల చెక్కు పంపిణీ

పరిశీలిస్తున్న ఎంపిడిఒ ఎ.రాజు

రోడ్ల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

సిసి రోడ్ల నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని గుత్తేదారులకు ఎంపిడిఒ ఎ.రాజు ఆదేశించారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలో నిర్మాణంలో ఉన్న సిసి రోడ్డును స్థానిక నేత సాలి సత్య నారాయణతో కలిసి ఆయన పరిశీలించారు. స్థానిక ఎస్‌సి కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 2.50 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా నిర్మాణ నాణ్యతను, వాడుతున్న మెటీరియల్స్‌ను ఆయన పరిశీలించి గుత్తేదారుకు పలు సలహాలు సూచనలు అందజేశారు.

పల్లంకుర్రులో వైసిపి కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - కాట్రేనికోన

పల్లంకుర్రులో వైసిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిలో ప్రభుత్వం నిర్వహించాలని తలపెట్టిన కార్యక్రమానికి నిరసనగా వైసిపి కో-ఆర్డినేటర్, మాజీ ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పల్లంకూరు మాజీ సర్పంచ్ నాతి సత్యనారాయణ ఇంటి వద్ద బుధవారం కోటి సంతకాల సేకరణ, రచ్చబండ నిర్వహించారు. అనంతరం వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా నాతి సత్య నారాయణను ఎన్నుకున్నారు. కార్యక్రమ ంలో మండల వైసిపి కన్వీనర్ నల్ల నరసింహ మూర్తి, ఎంపిపి కోలాటి సత్యవతి సత్యం, జడ్‌పిటిసి సభ్యుడు నేల కిషోర్, నగర పంచాయతీ ఛైర్మన్ కమిటీ ప్రవీణ్ కుమార్, పితాని బాలకృష్ణ, కాశి ముని కుమారి, చిట్టిబాబు, ఢిల్లీ నారాయణ, సర్పంచులు నాతి అలివేణి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - కాట్రేనికోన

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని బహిరంగ మల విసర్జన చేయరాదు అంటూ ఎంపిడిఒ వెంకటాచలం పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ఐకెపి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కాట్రేనికోన మండల సమైక్య కార్యాలయం నుంచి గేట్ సెంటర్ వరకు 90 మంది మహిళలతో ఈ ర్యాలీ నిర్వహించారు.

అటల్ ల్యాబ్ ఇన్‌ఛార్జులకు వర్క్‌షాప్

ప్రారంభించిన డిఇఒ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

జిల్లాలో గల 43 ప్రభుత్వ అటల్ టింకరింగ్ ల్యాబ్‌లను మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో అటల్ ల్యాబ్ ఇన్‌ఛార్జులకు ప్రత్యేక వర్క్‌షాప్‌ను బుధవారం పేరూరు జడ్‌పి ఉన్నత పాఠశాలలో డిఇఒ డాక్టర్ ఎస్‌కె.సలీం బాషా ప్రారంభించారు. ఈ శిక్షణను జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం సమన్వయం చేశారు. ఈ సందర్భంగా పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే వినూత్న ఆలోచనగా, సాల్ట్ వాటర్‌ను కండక్టర్‌గా ఉపయోగించిన లైటింగ్ ల్యాంప్‌తో దీపప్రజ్వలన నిర్వహించడంఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో భాగంగా అటల్ ల్యాబ్ నిర్వహణలో కీలకమైన అంశాలపై శిక్షణ అందించారు. ముఖ్యంగా అటల్ ల్యాబ్ రికార్డులు సరైన విధంగా ఎలా నమోదు చేయాలి, ఎటిఎల్ క్యాలెండర్‌ను పాఠశాలల్లో ఎలా వినియోగించాలి, 3డి ప్రింటర్ సాయంతో ఒక ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే దశలు, తదితర అంశాలను వివరించారు.రాష్ట్ర అటల్ ల్యాబ్ కోఆర్డినేటర్ హేమ పాల్గొన్నారు. శిక్షకులుగా అనిల్, స్వాతి వ్యవహరించారు. అటల్ హబ్ నోడల్ ఆఫీసర్‌గా పావని సేవలందించారు.ఈ శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులు, అటల్ ల్యాబ్ ఇన్‌ఛార్జిలు తొమ్మిది ప్రాజెక్టులను స్వచ్ఛందంగా రూపొందించి తరువాత వాటిని విద్యార్థుల చేత ప్రాయోగికంగా చేయించడం ద్వారా నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్నారు.అటల్ ల్యాబ్లను ఈ విద్యా సంవత్సరంలో మరింత బలోపేతం చేయాలన్న దృష్ట్యా ఎస్‌పిడి.శ్రీనివాస్, అలాగే కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విజయరామరాజు ప్రత్యేక ఆదేశాలతో ఈ వర్క్‌షాప్ నిర్వహించామని డిఇఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేమనరెడ్డి సంఘం వనసమారాధన

ప్రజాశక్తి - ఆలమూరు

జొన్నాడలో వేమనరెడ్డి సంఘం ఆధ్వర్యంలో బుధవారం కార్తీక వనసమారాధన ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఉన్న వేమన విగ్రహానికి రెడ్డి సంఘం యూత్ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, ప్రముఖ నేత తమలంపూడి రామకష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రెడ్డి సంఘం అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

పెదపట్నం లంక సర్పంచ్‌కు ఎంఎల్‌ఎ గిడ్డి పరామర్శ

ప్రజాశక్తి-మామిడికుదురు

పెదపట్నం లంక గ్రామ సర్పంచ్ సుందరనేడి రాజేష్ కుమార్ ఇటీవల వెన్నుపూస ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. బుధవారం పి.గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ సర్పంచ్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు కొమ్ముల జంగమయ్య, జనసేన మండల శాఖ అధ్యక్షుడు జాలం శ్రీనివాసరాజ, తుండూరి బుజ్జి కూ టమి నాయకులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న ఎంఎల్‌ఎ గిడ్డి

ముగిసిన బండారు అంత్యక్రియలు

పాడె మోసిన కుమార్తెలు

ప్రజాశక్తి - మండపేట

కమ్యూనిస్టు సీనియర్ నాయకుడు బండారు లక్ష్మణస్వామి అంత్యక్రియలు బుధవారం ఏడిదలో జరిగాయి. వయోభారంతో ఆయన మంగళవారం మృతి చెందిన విషయం విధితమే. ఆయన అం తిమ యాత్రలో వామపక్షాలు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. లక్ష్మణస్వామి పాడెను కుమార్తెలతో పాటు వామపక్షాలు, ప్రజాసంఘాలకు చెందిన మహిళలు మోసారు. ఈ కార్యక్రమంలోసామాజిక కార్యకర్త డాక్టర్ చెలికాని స్టాలిన్, జెవివి నాయకులు డాక్టర్ చల్లా రవికుమార్, ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రానాయక్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు సత్తిబాబు, బోడకొండ, సమతా వ్యవస్థాపకులు జి.యేసుదాసు, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గండి రవికుమార్, కార్మిక సంఘాల జిల్లా నాయకులు తోకల ప్రసాద్, బలరామ్, కాంగ్రెస్ కిసాన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకర రావు అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆలిండియా కిసాన్ సభ అధ్యక్షులు రావుల వెంకయ్య ఫోన్‌లో కుటుంబ సభ్యులతో మాట్లాడి సంతాపం ప్రకటించారు..

బండారు పాడెను మోస్తున్న కుమార్తెలు

నేరాలు ఘోరాలు

మాట్లాడుతున్న సిఐ వీరబాబు, పోలీసు ఉన్నతాధికారులు

కిడ్నాప్ కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి - అమలాపురం

బాలికను కిడ్నాప్ చేసిన నిందితుడుని పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం ఈ వివరాలను సిఐ వీరబాబు మీడియాకు వెల్లడించారు. ఈ నెల 10న స్కూల్ నుంచి వస్తున్న 10 ఏళ్ల వయస్సు గల బాలికను, వరసకు మావయ్య అయిన మట్టపర్తి దుర్గా నాగసత్యమూర్తి బైకుపై వచ్చి కిడ్నాప్ చేశాడన్నారు. బాలికను కాకినాడ తీసుకెళ్లాడన్నారు. బాలిక క్షేమంగా తిరిగి రావాలంటే తాను పంపిన యుపిఐ క్యూఆర్ కోడ్ స్కానర్‌కు డబ్బులు పంపించాలని నిందితుడు తల్లిదండ్రులను బెదిరించి డబ్బులు గుంజుకున్నాడని తెలిపారు. బాలిక తండ్రి కముజు వెంకటరమణ ఫిర్యాదు మేరకు అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామన్నారు. అనంతరం అమలాపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ స్వీయ పర్యవేక్షణలో పట్టణ సిఐ వీరబాబు, ఎస్ఐలు టి.శ్రీనివాస్, జోషీలు మూడు టీంలుగా ఏర్పడి గాలింపు చేపట్టారన్నారు. కేసు నమోదు చేసిన 11 గంటల్లోనే కిడ్నాప్ కాబడిన బాలిక ఆచూకీ గుర్తించి, తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించామన్నారు. పరారీలో ఉన్న నిందితుని బుధవారం పోతవరంలో అరెస్టు చేశామన్నారు. నిందితుడు నేరానికి ఉపయోగించిన బైకు, రెండు మొబైల్ ఫోన్లు, బాలిక స్కూల్ బ్యాగ్, లంచ్ బ్యాగ్, జత స్కూల్ షూలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుడిని అమలాపురం కోర్టులో హాజరుపరిచామన్నారు. నిందితునికి 14 రోజుల రిమాండ్ విధించడంతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించామని అన్నారు. ఈ కేసులో త్వరితగతిన స్పందించిన సిఐ వీరబాబు, ఎస్ఐలు శ్రీనివాస్, జోషి, సిబ్బందిని జిల్లా ఎస్‌పి రాహుల్‌మీనా అభినందించారు.

చోరీపై ఎస్‌పికి బాధితుల ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

తమ ఇంట్లో జరిగిన చోరీపై పోలీసులు సరిగా స్పందించట్లేదంటూ రఘుదేవపురం గ్రామానికి చెందిన పెట్టా సాయి ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. సెప్టెంబర్ 23న ఇంటికి తాళం వేసి తన భార్యతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లానని, సాయంత్రం వచ్చి చూసేసరికి బీరువాలోని 11 కాసుల బంగారపు వస్తువులు కనిపించలేదన్నారు. వీటి విలువ రూ.10లక్షలు ఉంటుందన్నారు. వెంటనే సీతానగరం పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, ఆ రోజు ఎస్ఐ లేరని, మరుసటి రోజు రమ్మని డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ చెప్పారని ఫిర్యాదులో తెలిపారు. దీంతో సెప్టెంబర్ 24న స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు ఇచ్చామన్నారు. తామకు కొంతమందిపై అనుమానం ఉందని పోలీసులకు తెలిపామన్నారు. నేటికీ పోలీసుల నుంచి స్పందన లేకపోవడంతో ఇక్కడి వచ్చినట్టు తెలిపారు. కేసును వేగంగా దర్యాప్తు చేయాలని ఎస్‌పి సీతానగరం ఎస్ఐ రామ్‌కుమార్‌ను ఆదేశించారు.

140 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని వీరవల్లి టోల్ ప్లాజా వద్ద 140 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిఐ రాంబాబుకు వచ్చిన ముందస్తు సమాచారంతో బుధవారం టోల్ ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో బొలెరో వాహనంలో ఫ్రూట్స్ ట్రేల మాటున రహస్యంగా దాచిపెట్టిన సుమారు 140 కేజీల గంజాయిని గుర్తించారు. ఈ గంజాయిని పాడేరు అటవీ ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నారని తెలిపారు. డ్రైవర్‌ను విచారిస్తున్నట్టు తెలిపారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

అదనపు కట్నం కోసం భర్త, అత్తింటివారు వేధిస్తున్నారంటూ కాటవరం గ్రామానికి చెందిన కోసూరు లక్ష్మీప్రసన్న పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేసింది. 2020లో చాగల్లు మండలం చాగల్లు గ్రామానికి కోసూరి జగదీష్‌తో తనకు వివాహమైందని పేర్కొంది. కొంత కాలం కాపురం సజావుగానే జరిగిందని తెలిపింది. ఇటీవల తన భర్త జగదీష్, అత్త అమ్మాణి కలిసి అదరపు కట్నం తీసుకురావాలంటూ వేధింపులకు గురి చేస్తున్నారని లక్ష్మీ ప్రసన్న ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

గుండెపోటుతో యాత్రికురాలి మృతి

ప్రజాశక్తి - కాట్రేనికోన

కుండలేశ్వరం గ్రామంలో పార్వతీ సమేత కుండలేశ్వర స్వామి ఆలయం వద్ద అపశృతి చోటుచేసుకుంది. కార్తీక మాసం కావడంతో విశాఖపట్నం నుంచి ఆలయ దర్శనానికి వచ్చిన బొట్టా నిర్మల(67) గుండెపోటుకు గురై మరణించింది. నిర్మల స్వామివారిని దర్శించుకుని, అనంతరం అన్నప్రసాదం స్వీకరించారు. ఆలయం బయట కూర్చుని విశ్రాంతి తీసుకుంటుండగా ఆమె ఆకస్మికంగా గుండెపోటుకు గురై అక్కడికక్కడే కుప్పకూలింది. వెంటనే అక్కడున్న యాత్రికులు, వైద్య సిబ్బంది సపర్యలు చేసినా ఫలితం లేకపోయింది.

పేకాడుతున్న ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి - యానాం

పేకాట శిబిరంపై యానాం పోలీసులు మంగళవారం రాత్రి దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేశారు. స్థానిక న్యూ జైల్ స్ట్రీట్ భాగ్యలక్ష్మి రైస్ మిల్లులోని ఒక షెడ్డులో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో ఎస్ఐ పునీత్ రాజ్ సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.12,500 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ-2 కట్టా సుబ్బరాజు తెలిపారు.

సంతకాలు సేకరిస్తున్న ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్

వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా యువజన మరియు విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారం విఎస్ఎం కళాశాల ఆవరణలో జరిగింది. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ పాల్గొని, విద్యార్థులు, కార్యకర్తలతో కలిసి సంతకాలు సేకరించారు. రాష్ట్రంలోని 17 మెడికల్ కాలేజీలను ప్రయివేటుపరం చేయాలన్న కూటమి ప్రభుత్వం వైఖరి గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, ఛైర్‌పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి, కన్వీనర్లు పోలినాటి వరప్రసాద్, గాదం శెట్టి శ్రీధర్, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు గొల్లపల్లి నవీన్, ఆలమూరు మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు ఈదర తేజ, కోనసీమ జిల్లా ఉపాధ్యక్షులు కొయ్య బంగారు బాబు, జిల్లా యాక్టివిటీ సెక్రటరీ వెన్నేటి సుందర్ రామ్ కుమార్ జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి, కౌన్సిలర్లు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

కాకినాడలో విలీనం చేయాలని టిడిపి న్యాయవిభాగం కార్యదర్శి రాజీనామా

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గంను ప్రజల కోరిక మేరకు కాకినాడ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ టిడిపి నాయకులు, నియోజకవర్గం న్యాయవిభాగం కార్యనిర్వాహక కార్యదర్శి దొమ్మాలపాటి సత్యనారాయణ తమ పదవికి రాజీనామా చేయనున్నట్లు బుధవారం ప్రకటించారు. ఇప్పటివరకు కాకినాడ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తూ అనే ఉద్యమాలు జరిగిన ఫలితం లేకపోవడంతో ఆయన తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతోపాటు టిడిపికి చెందిన ఆళ్ల సుబ్రహ్మణ్యం కూడాపార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

వెంకన్న ఆలయ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు యాత్రికుల సౌకర్యాల కల్పనకు చర్యలు చేపడతామని విశాఖ ఎంపీ మతుకుమిల్లి భరత్, కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానం దరావు అన్నారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో రూ.1.16 కోట్లతో నిర్మించనున్న టెన్షెల్ షెడ్ నిర్మాణానికి ఎంపీ శ్రీ భరత్, ఎంఎల్ఎ బండారు సత్యానందరావులు శంకుస్థాపన చేశారు.నూతనంగా ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ వాహనాన్ని ప్రారం భించారు. తొలుతుగా ఆలయ అధికారులు ఎంపీ, ఎంఎల్ఎకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ ంతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపి బిసి కో-ఆపరే టివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంత కుమారి, అమ్ముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్‌రావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వెంకన్న హుండీ ఆదాయం రూ.1.59 కోట్లు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీల ఆదాయాన్ని బుధవారం ఆలయ ముఖ మండపంలో అసిస్టెంట్ కమిషనర్, జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి జె.రామలింగేశ్వర రావు పర్యవేక్షణలో 27 రోజులుగాను లెక్కించారు. ఈ లెక్కింపులో అలాగే శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయ హుండీలతో కలిపి రూ.1,59,44,748, బంగారం 15 గ్రాముల, వెండి 910 గ్రాములు, 8 దేశాల 35 కరెన్సీ నోట్లు సమకూరాయని ఆలయ డిసి నల్లం సూర్య చక్ర ధర రావు తెలిపారు.. కార్యక్రమంలో రాజమహేంద్రవరం దేవదాయ శాఖ తనిఖీదారు, వైవైవి.సత్యనారాయణ, గ్రూపు దేవాలయాల కార్యనిర్వాహణ అధికారులు పాల్గొన్నారు.

హుండీల లెక్కింపులో చేతివాటం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. ఈలెక్కింపు కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి సేవకులు పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ద్రాక్షారామం గ్రామానికి చెందిన వాసంశెట్టి శ్రీనివాసరావు అనే సేవకుడు చేతివాటం ప్రదర్శించి వేలాది రూపాయలను దొంగలిస్తుండగా స్థానిక సెక్యూరిటీ గార్డ్ పట్టుకుని ఆలయ అధికారులకు అప్పగించాడు. అతనిపై స్థానిక స్టేషన్లో ఆలయ అధికారులు అధికారులు ఫిర్యాదు చేశారు..

కాంగ్రెస్ పార్టీకి పలువురి రాజీనామా

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి కాంగ్రెస్ పార్టీ నాయకులు తీరును నిరశిస్తూ యానాంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ములకపాటి ప్రసాద్ రాజు, చీకట్ల రామకష్ణ తదితరులు ఆ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల యానాం బ్లాక్ కాంగ్రెస్ కమిటీని వేశారని, తమను అసలు సంప్రదించలేదని తెలిపారు.కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి పదవులు ఇస్తున్నారని, పార్టీలో పనిచేసే సీనియర్‌లకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. గత ఎంపీ ఎన్నికల్లో యానాంలో ఇంటింటా ప్రచారం చేసి పార్టీకి ఏడు వేలకు పైగా ఓట్లు రావడానికి కృషి చేసినా విలువ లేదన్నారు. కర్నీడి సత్యనారాయణ, గిడ్ల బాలయోగి, మెల్లం వెంకటేశ్వరరావు, బండారు పల్లం రాజు పార్టీకి రాజీనామా చేశారు.

కబడ్డీ పోటీలకు విద్యార్థులు

ప్రజాశక్తి-పెదపూడి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాకినాడలో జరిగిన కబడ్డీ సెలక్షన్స్ లో పెదపూడి గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాలకి చెందిన విద్యార్థినిలు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. కె.రితిక, సత్యసాయి, ఎస్.నవ్య, ఎల్.రామ వీరదుర్గా శివ అండర్ 14కబడ్డీ విభాగములో ఎంపికైన విద్యార్థులు త్వరలో మచిలీపట్నంలో జరిగే క్రీడలలో రాష్ట్ర స్థాయి పోటీలు జిల్లా తరపున పోటీ పడతారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు భోగిళ్ళ మురళీ కుమార్ తెలిపారు.

ఎస్.పైడిపాలలో గ్రామసభ

ప్రజాశక్తి-రౌతులపూడి

ఎస్.పైడిపాలలో నల్లరాతి క్వారీ తవ్వకాలకు సంబంధించి బుధవారం ఆర్‌డిఒమ శ్రీరమణి ప్రజాఅభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఎస్.పైడిపాల ప్రజలకు తాగునీరు, వైద్యానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని సంస్థ నిర్వాహకులు హామీ ఇచ్చారు. భారీ లారీల రవాణా ఇబ్బందులు పడుతున్నామని వేగ నియంత్రణ చర్యలు చేపట్టాలని స్థానికులు సభ దృష్టికి తీసుకువచ్చారు. రౌతులపూడి మండల అభివృద్ధికే కేటాయించాలని డిమాండ్ చేశారు.

బహూకరిస్తున్న దాతలు

బాల బాలాజీకి వెండి మామిడి తోరణాల బహూకరణ

ప్రజాశక్తి-మామిడికుదురు

మామిడికుదురుకు చెందిన సుదర్శనం వెంకట సుబ్రహ్మణ్యం వారి కుమారులు శ్రీనాథ్, జయ శ్రీదేవి దంపతులు, వారి కుటుంబ సభ్యులు అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి వారిని బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి రూ.30 వేల విలువైన165 గ్రాముల వెండితో తయారు చేయించిన మామిడితోరణాలను సమర్పించారని ఆలయ సహాయకమిషనర్ ఎం.సత్య నారాయణ రాజు తెలిపారు వీరికి అర్చకులు ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం అందజేశారు.

వేలం నిర్వహణపై ఫిర్యాదు

ప్రజాశక్తి - మామిడికుదురు

ఆదుర్రు గరువులో శిథిల పాఠశాల భవనం వేలంపాటలు సర్పంచ్ శ్రీనివాస రావు లేకుండా నిర్వహించారని స్థానికులు ఎంపిడిఒకు బుధవారం ఫిర్యాదు చేశారు. శిథిల భవనం తొలగింపు రూ.11 వేలకు ఆక్షన్ రాసుకుని వెళ్లిపోయారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై మండల పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావుని వివరణ కోరగా సర్పంచ్‌కు ఫోన్ చేశామని ఆయన రాలేదన్నారు.విద్యా కమిటీ ఛైర్మన్, స్థానికులు 11 మందితో సంతకాలు తీసుకుని వేలం పాట నిర్వహించామని అన్నారు. పాటదారుడు 10 శాతం డిపాజిట్ కట్టమనగా కట్టలేదని పెండింగ్‌లో పెట్టామని తెలిపారు.

ఎక్సైజ్ సిఐ కాత్యాయనికి సత్కారం

మహిళలు ఆత్మస్థయిర్యాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - కొత్తపేట

మహిళలు ఆత్మస్థయిర్యాన్ని పెంపొందించుకుని సమాజంలో ధైర్యంగా ముందుకు సాగాలని కొత్తపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ కాత్యాయని పిలుపునిచ్చారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలు కుంచే సునీత ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రంథ పాలకురాలు సునీత నేతృత్వంలో రిటైర్డ్ లైబ్రేరియన్ చామకూర నాగేశ్వరరావు, రోటరీ క్లబ్ జాయింట్ సెక్రెటరీ కూచిమంచి సుధాకర్, విద్యార్థినిలు ఎక్సైజ్ సిఐ కాత్యాయనిని సత్కరించారు. తదనంతరం దేశభక్తి, జానపద గీతాల పోటీలను నిర్వహించారు.

In the Court of Civil Judge (Senior Division) Prl. Senior Civil Judge, Eluru, Eluru Dist.
O.S.126/2018

Between:
Vegunta Satya Vani (Died) and Others ...Plaintiffs
And
Kanniganti Vishnu Priya Devi etc ...Defendants

పై నెంబరు దావా గ్రంథంలో పార్టీషను దావాలో 8వ ప్రతివాదియైన మిక్కిలినేని శ్రీనివాస చక్రవర్తి S/o.Late లక్ష్మణరావు, డోరునెం.9-12-31, Flat F3, Vasista Enclave, Amarwades Gardens, Ramanayyapeta, Sarapavaram Junction, Kakinada, E.G.Dist. అనువార్కి తమ కోర్టు వారు ఉత్తర్వులు ప్రకారం అనేక పర్యాయములు సమన్లు పంపియున్నను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున 8వ ప్రతివాది సదరు దావాలో కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పేపరు ద్వారా సమన్లు చేయుటకు ఆర్డరు వేసినారు. కావున ది.4-12-25వ తేది ఉదయం 10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట స్వయంగా కాని ప్లీడరు గారి ద్వారా కాని హాజరుకాగలరు. లేనియెడల దావా గ్రంథంలో మీ పరోక్షమందు విచారించబడును.

వై.నిర్మలా దేవి
ఏలూరు వాది తరపు అడ్వకేట్,
తేది.10-11-25 ఏలూరు.

Lost Passport

Iam **Muthabathula Jyothi,** W/o Nagaraju, Residing at D.No.1-96, NANDAMPUDI (V) Ambajipeta Mandal, I was Lost my Pasport in the Travelling from House to Xerox Center Pasport No. **X0674491**, I Request you the my Passport

Muthabathula Jyothi
W/o Nagaraju, Residing at D.No.1-96, NANDAMPUDI (V) Ambajipeta Mandal, Dr. B.R.A. Konaseema Dist. A.P.
Cell: 8897798604

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సన్నిదికి
IANo.441/2024, ASNo.59/2018
Between:-
పెనుమాల అనన్య గీత ...పిటిషనరు/అప్పిలెంటు
మరియు
పెనుమాల కోటేశ్వరరావు వగైరాలు
...రెస్పాండెంట్లు/ రెస్పాండెంట్లు
R4. పెనుమాల రవితేజ S/o. ప్రసన్నకుమార్, హిందువు, ఉద్యోగం, వయస్సు.23సం॥లు, డోర్‌నెం.2-107, A,B నగర్, బండార్లంక, అమలాపురంమండలం, Dr.B.R.A.కోనసీమజిల్లా.
R5. పెనుమాల నీరజ్ S/o. ప్రసన్నకుమార్, వయస్సు 20సం॥లు, -do- -do-
ఈ నెంబరులో 4,5,రెస్పాండెంట్లుకు నోటీసులు అమలు నిమిత్తం శ్రీ కోర్టు వారు ద్వారాను,పోస్టల్ ద్వారాను పలు పర్యాయములు పంపించగా అమలు జరగనందున సదరు 4,5 రెస్పాండెంట్లుకు నోటీసులు అమలు నిమిత్తం **ది.03-12-2025** తేదిని శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం **గం॥10.30 ని॥లకు** హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

అడపా వెంకట సత్యప్రసాద్
అమలాపురం అడ్వకేట్, అమలాపురం
ది.18-11-2025 సెల్.9666776789

IN THE COURT OF THE II SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT:: HYDERABAD
O.S.No. 249 of 2021

Between:
M/s.Sree Jayajothi Cements Private Limited **...Plaintiff.**
AND
M/s. Sri Lakshmi Narasimha Infra's & anr. **...Defendants.**
To
1. M/s. Sri Lakshmi Narasimha Infra's, Rep. by its Managing Partner Mr.P.Srinivasa Raju,
2. Mr.P.Srinivasa Raju S/o not known to Plaintiff, Managing Partner of M/s.Sri Lakshmi Narasimha Infra's, Both at: 4-73, Madhura Nagar, Kakinada, East Godavari District, Andhra Pradesh-533004
...Defendants.

Please take notice that the Plaintiff herein has filed the above suit for recovery of the suit amount and the matter stands posted to 12-12-2025 for your appearance. You are, therefore hereby directed to appear before this Hon'ble Court on the above date either in person or through your Counsel at 10:30 A.M and take necessary stand, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON"BLE COURT//

P. KISHORE KUMAR
P.SRINIVASA KUMARI
Advocates
Flat No.202, Suseela Sadan, Anandnagar Colony, Khairatabad, Hyderabad-500004.
Cell No: 9440040799

ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి

ఘనంగా కార్తీక వన సమారాధన

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి బుధవారం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు, మహిళా కౌన్సిలర్లు ముందుగా ఉసిరి చెట్టు వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు స్థానిక ఎన్‌విఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. వార్డు సచివాలయాల సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ రాజు, డి.శ్రీకాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులు కంచుమర్తి బాబురావు, సీనియర్ నాయకులు గరికిపాటి సూర్యనారాయణ, విప్ వాడ్రేవు సాయిప్రసాద్, అంకం శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విందు భోజనం ఏర్పాటు చేశారు.

బూటకపు ఎన్‌కౌంటర్లతో సమస్యలు పరిష్కారం కావు

ప్రజాశక్తి - రామచంద్రపురం

బూటకపు ఎన్‌కౌంటర్లతో సమస్యలు పరిష్కారం కావని,ప్రభుత్వ ఈ హత్యలను నిలిపివేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు వి.భీమశంకరం, ఐఎఫ్‌టియు నాయకులు చింతా రాజారెడ్డి అన్నారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి టైగర్ జోన్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌పై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని అన్నారు. విజయవాడ, కాకినాడ జిల్లాలో పట్టుకున్న వారికి ఏ విధమైన ప్రమాదం కలగకుండా వెంటనే కోర్టులో హాజరు పరచి వారి జీవించే హక్కును రక్షించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి.

పలువురికి ఎంఎల్ఎ ఆనందరావు పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మృతిని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ ఆనందరావు

చల్లపల్లిలో ఇటీవల పలువురు మృతి చెందారు. బాధిత కుటుంబాలను బుధవారం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు బుధవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన నాగులపల్లి పవన్, కోన తాతారావు, సుంకర పేరయ్య నాయుడులు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను ఎంఎల్ఎ ఆనందరావు పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపిటిసి కుంపట్ల నరసింహరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గొలకోటి చిన్న, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల చెల్లయ్య నాయుడు, పోలిశెట్టి శివాజీ, నిమ్మకాయల లక్ష్మణ పేరయ్య నాయుడు తదితరులు ఉన్నారు.

మహారాజశ్రీ తుని అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.170/2019
గంజవరపు పద్మారావు ...పిటీషనరు/వాది
మరియు
కోరుమిల్లి శ్రీను @ రమణ
...రెస్పాండెంటు/ ప్రతివాది
To
కోరుమిల్లి శ్రీను @ రమణ S/o నాగులు, వ.51 సం.లు., హిందు, ధోబి, D.No.1-192, పాత కొట్టాం, కోటనందూరు మండలం, తుని కోర్ట్ లిమిట్స్.

పై నెంబరు దావాలో మీరు రెస్పాండెంటు/ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు నోటీసులు పంపినప్పటికిన్ని మీరు కావాలని తీసుకొనియుండలేదు. కావున మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట తేది.**28-11-2025** వ తేదీన ఉదయం **10.30**లకు హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోవలెను. లేని యడల మీ పరోక్షమున తీర్మానము చేయుబడును.

ఇట్లు
శ్రీయాళ్ళ బదరీ నారాయణ మూర్తి
అడ్వకేట్,
తేదీ : 17/11/2025 తుని

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA(MACT)
M.V.O.P.No.2/2024

Between:-
Smt.Rotta Dalamma and Others **...Petitioners**
And
Edurumilli Lokesh & Others **...Respondents**
To.
R1. Edurumilli Lokesh S/o. (Late) Balaji swami, (Rider of the Vihicle) aged 17years, Parlopeta, Kakinada.
R2. Kona Haribabu S/o. Chinna Verikanna, (Owner of the Vehicle) R/o. 4-72/1, Venugopala Swami Temple, Alluri Sitaramaraju Statue, Kajuluru Mandal.

పై నెంబరు పిటిషన్‌లో 1వ మరియు 2వ రెస్పాండెంట్సు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.04-12-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

రమణమ్మ లా ఛాంబర్స్ & ఛార్టీస్
గొరుసు రాజకిర్తి
అడ్వకేట్, కాకినాడ
సెల్.9703869199

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
OP.No.330/2024
Between:-
సరెళ్ళ రాజశేఖర్ **...పిటిషనర్**
మరియు
సరెళ్ళ(చోడే) సాయిలక్ష్మి @ షెబా మరియు ఒకరు
...రెస్పాండెంట్స్
To.
R1. సరెళ్ళ(చోడే) సాయిలక్ష్మి @ షెబా W/o. రాజశేఖర్ R/o.D/o.చోడే బాస్కర్ రావు, ఉంద్రాజవరం, గ్రామం మరియు మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు కేసులో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది.28-11-2025**వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **గం॥10.30ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలియపరచవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది. 28-11-2025
(శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం)
శ్రీ నందెపు చిన వెంకటేశ్వరరావు
శ్రీ కుంచే శ్రీనివాసరావు
అమలాపురం అడ్వకేట్స్, అమలాపురం
ది.19-11-2025 సెల్.9885464893

Before The VIII Addl. Motor Accidents Claims Tribunal : Nellore
M.V.O.P.No. 531 / 2024
1. Bandi Jayalakshmi
2. Bandi Sreenija - Claimants
Versus
Sagi Veera Venkata Satya Subramanya Varma - Respondent

Notice

To,
Sagi Veera Venkata Satya Subramanya Varma, S/o **Sagi P.V.S.S.** Owner of the Car bearing No. AP-05-DB-9999, Resident of 9-1622, Prathipadu, Prathipadu Mandal, East Godavari, Kakinada.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే12-12-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేనాటి చంద్రశేఖర రెడ్డి, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
IPNo.24/2025
Between:-
దంగేటి శ్రీ కృష్ణ **...పిటీషనరు**
మరియు
గూటం సత్యనారాయణ అండ్ అదర్స్
...రెస్పాండెంట్లు
టు.
1. గూటం సత్యనారాయణ తండ్రి తాతారావు, డోర్‌నెం.2-63, బీరవారి పేట, మొగళ్ళమూరు విలేజ్, అల్లవరం మండలం
2. గూటం మంగాదేవి తండ్రి పోతుల కిరణ్ కుమార్, డోర్‌నెం.2-63,మొగళ్ళమూరు విలేజ్, అల్లవరం మండలం.
ది.01-08-2025 సం॥తేదిన 1వ రెస్పాండెంటు, 2వ రెస్పాండెంటు పేర వ్రాయించిన పిటిషను షెడ్యూలు క్రయ దస్తావేజు Annul అని, 1వ రెస్పాండెంటుని ఇన్‌సాల్వెంటుగా ప్రకటించమని కోరుచు, పిటిషను షెడ్యూలు ఆస్తికి రిసివర్‌ని నియమించి ఛార్జి చేయవలసినదిగాను పిటిషనరు అండర్ సెక్షన్ 9(2) మరియు 10(3) ఆఫ్ ప్రొవిన్సియల్ ఇన్‌సాల్వెన్సి యాక్టు క్రింద పైన తెలిపిన వారి కోర్టులో పిటిషను దాఖలు చేసినారు. **ది.01-12-2025** తేదీన ఉదయం **గం॥10.30 ని॥లకు** రెస్పాండెంట్లు కోర్టులో హాజరు అయి ఆక్షేపణలున్న యెడల తెలియపరచు కొనవలెను. యితరులు ఎవరికైనను అభ్యంతరములున్న ఎడల హాజరు అయి తెలియపరచుకొనవలెను.

షెడ్యూలు
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా (ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా) అల్లవరం సబ్‌రిజిస్ట్రార్, అల్లవరం మండలం దేవగుప్తం గ్రామం జి.పల్లం భూమి రి.స.నెం.732 పూరా య.14-78 సెంట్లు ఉత్తరం వైపు 0-42 1/2 సెంట్లు హద్దులు
తూర్పు:- నామన నాగేశ్వరరావు భూమి
దక్షిణం:- పంటకాల్వ ఇరిగేషన్ కెనాల్
పడమర:- యీ నెంబరు భూమి
ఉత్తరం:- బీర సావిత్రి భూమి

నల్లా ప్రభాకర్
నల్లా సురేష్
అమలాపురం పిటిషనరు తరపు న్యాయవాదులు
ది.17-11-2025 అమలాపురం

మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

అమలాపురంలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నాయకుల నివాళి

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆమె విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అమలాపురం: స్థానిక హైస్కూల్ సెంటర్ వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అయితాబత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు యార్లగడ్డ రవీంద్ర, పిసిసి మాజీ ఉపాధ్యక్షులు మషిణి రామకృష్ణారావు, మాజీ ఎంపిపి జోగి అర్జునరావు , జిల్లా మహిళా అధ్యక్షురాలు మెహబూబా షకీలా జిల్లా ప్రధాన కార్యదర్శిలు వస్కా బాబు, సుగ్గు ప్రసాద్, పులుసుగంటి ప్రకాష్, అయితా బత్తుల కుమార్ సింగ్ తదితరులు ఉన్నారు.

మామిడికుదురు: మామిడి కుదురు సెంటర్లో. ఇందిరా గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అప్పన రామకృష్ణ ఆధ్వర్యంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు. నీతిపూడి బాల సత్య నారాయణ, వానరాశి దుర్గారావు పూలమాలలు వేశారు.

దస్తావేజులు పడిపోయినవి

జగ్గంపేట మండలం రాజపూడి గ్రామానికి చెందిన పైల నాగమణి భర్త దేవుడు అను నాకు జె.కొత్తూరు పంచాయితీ పరిదిలోని రెవెన్యు పరిధి తిరుపతిరాజుపేటలోని సర్వేనెంబరు 36/2c లో 1.00సెంట్లు భూమికి సంబంధించి దస్తావేజు నంబర్ 910/1986 తేదీ 05-05-1986 కలిగిన ఒరిజినల్ దస్తావేజులు తీసుకుని 17-11-2025న రాజపూడి నుండి జగ్గంపేట జిరాక్స్ షాపుకు వెళుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎంత వెతికినను దొరికియుండలేదు. ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

పైల నాగమణి భర్త లోవరాజు
రాజపూడి జగ్గంపేట మండలం
సెల్.8978268722